ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, నార్త్ మాసిడోనియా దేశాల మధ్య ప్రజాస్వామ్య విలువలు, స్నేహసంబంధాలు మరింత బలోపేతం అయ్యాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ అన్నారు.
2. నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.
3. మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ - 27 దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు, 19 దేశాలతో అవగాహనా ఒప్పందాల ద్వారా డ్రగ్స్ నియంత్రణలో అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేసిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు.
4. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ముజఫరాబాద్ ప్రాంతాలలో ఈరోజు అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది.

## EVE PRESIDENT-MACEDONIA VISIT

భారత్, నార్త్ మాసిడోనియా దేశాల మధ్య ప్రజాస్వామ్య విలువలు, స్నేహసంబంధాలు మరింత బలోపేతం అయ్యాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ అన్నారు. నార్త్ మాసిడోనియా రాజధాని స్కోప్జేలో ఆ దేశ అధ్యక్షురాలు గోర్దానాతో జరిపిన చర్చల అనంతరం రాష్ట్రపతి ముర్మూ మీడియాతో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారంతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై సమీక్షించినట్లు తెలిపారు. ఐటీ, వ్యవసాయం, ఆహార ప్రాసెస్సింగ్, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, బయోటెక్నాలజీ, పర్యాటకం, సినిమా రంగాలలో సహకారాన్ని

విస్తరిస్తూనే.. ఇరు దేశాల మధ్య వాణిజ్యం , పెట్టుబడులను పెంపొందించుకోవడానికి ఇరుపక్షాలు అంగీకరించాయని రాష్ట్రపతి చెప్పారు. ఆర్థిక బంధాన్ని బలోపేతం చేయడానికి 'ఇండియా-నార్త్ మాసిడోనియా బిజినెస్ ఫోరమ్' ఒక మంచి వేదికగా నిలుస్తుందన్నారు.

బైట్ ... ముర్ము, రాష్ట్రపతి

NSD

**PARLIAMENT**

నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు చెరో మూడు సార్లు వాయిదా పడిన అనంతరం , చివరకు రేపటికి వాయిదా పడ్డాయి. ఉభయ సభలలోనూ ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులతో సభా మధ్యలోకి దూసుకెళ్లి, నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలిగించారు. సభా మర్యాదలను కాపాడుతూ , ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమాలను కొనసాగించేందుకు సహకరించాలని ప్రిసైడింగ్ అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ గందరగోళం సర్దుమణగలేదు. దీంతో నిత్యం జరిగే ప్రశ్నోత్తరాల సమయం , జీరో అవర్ వంటి కీలక కార్యక్రమాలను కూడా నిర్వహించలేక , చివరకు ఉభయ సభలను రేపు ఉదయం 11 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

NSD

**CHIRAG PARLIAMENT REAX**

విద్యా రంగంలో సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆహార ప్రాసెస్సింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యతో సహా అన్ని రంగాలలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని , దీని ప్రకారం అన్ని మంత్రిత్వ శాఖలలో సంస్కరణలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు నిరసనలు ఆపి , నిర్మాణాత్మక సూచనలు ఇస్తూ అర్థవంతమైన చర్చల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

CHIRAG-PASWAN-ON-OPPOSITION

NSD

## NADDA- RML VISIT

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈరోజు న్యూఢిల్లీలోని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిని సందర్శించి , అక్కడి వైద్యులతో సమావేశం నిర్వహించారు. దేశ రాజధానిలో నిన్న జరిగిన 'నీట్-యుజి 2026' పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నిరసనల్లో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని ఆయన సమీక్షించారు. అనంతరం నడ్డా - లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌ను కూడా సందర్శించి , అక్కడ చేరిన నిరసనకారులను పరామర్శించారు.

NSD

## LS - DRUG CONTROL

మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ - 27 దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు , 19 దేశాలతో అవగాహనా ఒప్పందాల ద్వారా డ్రగ్స్ నియంత్రణలో అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేసిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుందని చెప్పారు. అందులో భాగంగా , మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం అనే సవాలును ఎదుర్కొనేందుకు గత నెలలో 'నార్కోటిక్స్ కంట్రోల్ విజన్ డాక్యుమెంట్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మయన్మార్, నేపాల్, థాయ్‌లాండ్, శ్రీలంక, ఇండోనేషియా, సింగపూర్, అమెరికా వంటి దేశాలతో డ్రగ్స్ సంబంధిత విషయాలపై భారతదేశం క్రమం తప్పకుండా డైరెక్టర్ జనరల్ స్థాయి , ద్వైపాక్షిక చర్చలు జరుపుతుందని రాయ్ తెలిపారు.

NSD

## LS-GIRIRAJ-TEXTILE EXPORTS

జౌళి, దుస్తుల రంగంలో అంతర్జాతీయ పోటీతత్వాన్ని , ఎగుమతుల సన్నద్ధతను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేసిందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చెప్పారు. ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిస్తూ ఆయన... ప్రపంచవ్యాప్త ప్రతికూల పరిస్థితులు, భౌగోళిక రాజకీయ ఆటంకాలు ఎదురైనప్పటికీ, 2025-26

ఆర్థిక సంవత్సరంలో హస్తకళలతో కలిపి భారతదేశ జౌళి , దుస్తుల ఎగుమతులు 3 లక్షల 25 వేల కోట్లు దాటాయని, ఇది 1.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. 2024-25లో ఈ ఎగుమతుల విలువ 3 లక్షల 19 వేల కోట్లుగా ఉందని పేర్కొన్నారు.

NSD

**JITENDRA- IIPA AND ICAI MOU**

వేగంగా పట్టణీకరణ చెందుతున్న దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల సమర్థవంతమైన పట్టణ స్థానిక సంస్థలను రూపొందించడానికి పరిశోధన , వృత్తిపరమైన నైపుణ్యం కలిగిన బలమైన సంస్థలు అత్యావశ్యకమని కేంద్ర సిబ్బంది , ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భారతదేశ తదుపరి తరం పరిపాలనా సంస్కరణలు క్షేత్రస్థాయిలో ఆధారాలతో కూడిన నిర్ణయాలు , వృత్తిపరమైన సామర్థ్య పెంపుదల , బలమైన ఆర్థిక నిర్వహణ ఆధారంగా సాగాలని మంత్రి అన్నా రు. మున్సిపాలిటీల సామర్థ్య పెంపుదల , మున్సిపల్ అకౌంటింగ్ , ఆర్థిక నిర్వహణ పద్ధతులను బలోపేతం చేయడం కోసం.. **IIPA** పరిధిలోని సెంటర్ ఫర్ అర్బన్ స్టడీస్ , **ICAI** ల మధ్య జరిగిన అవగాహనా ఒప్పంద కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

NSD

**VP TAMIL NADU**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపు తమిళనాడులోని కోయంబత్తూరు, తిరుప్పూర్ జిల్లాలలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా , కోయంబత్తూరులోని GKNM కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర వుతారు. అనంతరం తిరుప్పూర్ జిల్లా, అవినాశిలో ఉన్న ప్రసిద్ధ అవినాశి లింగేశ్వర శివాలయాన్ని కూడా ఉప రాష్ట్రపతి సందర్శిస్తారు.

NSD

**MINORITIES COMMISSION-CHAIRMAN**

జాతీయ మైనారిటీ కమిషన్ చైర్మన్‌గా హర్జీత్ సింగ్ గ్రెవాల్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 16వ తేదీన కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆయన నియామక ఉత్తర్వులను జారీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రెవాల్ మీడియాతో మాట్లాడుతూ... కమిషన్ అన్ని మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం స్వతంత్రంగా పనిచేస్తుందని తెలిపారు. దేశంలో మైనారిటీల పరిస్థితిపై కొందరు ప్రచారం చేస్తున్న అపోహలను ఆయన తోసిపుచ్చారు.

NSD

IMD

హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ముజఫరాబాద్ ప్రాంతాలలో ఈరోజు అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. ఢిల్లీ , హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, తూర్పు మధ్యప్రదేశ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఈశాన్య భారత దేశంలోని పలు ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలుపుతూ 'ఆరెంజ్ అలర్ట్' ప్రకటించింది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ , లడఖ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో రా బోయే మూడు రోజుల పాటు ఉరుములు , మెరుపులతో కూడిన బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు , బీహార్, అంతర్గత కర్ణాటక, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలలో కూడా ఈ నెల 24వ తేదీ వరకు ఇటువంటి వాతావరణ పరిస్థితులే కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

NSD

**SANJIO::LAXMI EP-II**

**21.07.2026**

**EVE PRESIDENT-MACEDONIA VISIT**

President Droupadi Murmu today said India and North Macedonia have reaffirmed their deep and friendly ties, based on shared democratic values and mutual respect. Addressing the media in Skopje after talks with President Gordana Siljanovska-Davkova, President Murmu said both sides

reviewed the entire spectrum of bilateral cooperation and exchanged views on regional and global issues.

The President said India and North Macedonia agreed to promote greater trade and investment, while expanding cooperation in sectors such as IT and IT-enabled services, agriculture, food processing, pharmaceuticals, textiles, biotechnology, tourism, hospitality and film-making. She said the India-North Macedonia Business Forum will provide a valuable platform to strengthen economic engagement.

President Murmu also announced that India will double the number of ITEC training slots for North Macedonia, including courses in Artificial Intelligence. She welcomed North Macedonia's intent to join global initiatives led by India, including the International Solar Alliance, the Coalition for Disaster Resilient Infrastructure and the Global Biofuels Alliance.

Highlighting cultural ties, the President said both countries will renew the Memorandum of Understanding on healthcare cooperation, with a special focus on traditional systems of medicine. She also expressed happiness over the joint unveiling of a bust of Mahatma Gandhi at the Museum of Skopje, describing it as a symbol of the shared values that unite the people of India and North Macedonia.

President Murmu expressed confidence that her landmark visit will further strengthen the multifaceted partnership between the two countries and take bilateral relations to new heights.

Earlier, President Murmu received a warm ceremonial welcome at Villa Vodno, the official residence of the President of North Macedonia, in Skopje. The welcome marked the beginning of her state engagements during her historic visit to the country. President Murmu was received by the President of North Macedonia, Gordana Siljanovska-Davkova, at Villa Vodno. A ceremonial guard of honour was presented to the visiting Indian President, followed by the playing of the national anthems of India and North Macedonia.

As part of her historic State Visit to North Macedonia, President Droupadi Murmu paid homage to one of the country's most revered national heroes, Gotce Delchev. President Murmu laid a wreath at the grave of Goce Delčev, located at the Church of St. Spas in Skopje. The ceremony reflected India's respect for North Macedonia's rich history and its national heroes.

President Murmu's visit is the first-ever visit by an Indian President to

North Macedonia, marking an important milestone in India–North Macedonia relations. The visit reflects India's commitment to expanding cooperation with countries in the Balkan region.

**<>SUBHASHREE/MOLDOVA/MAIL/1628**

**PARLIAMENT:**

Both Houses of Parliament were adjourned for the day after facing three adjournments each due to persistent opposition protests over the NEET paper leak. In both the Lok Sabha and Rajya Sabha, opposition members entered the Well with placards and disrupted proceedings through continuous sloganeering. Despite multiple appeals from presiding officers urging members to maintain parliamentary decorum and allow scheduled business to proceed, the chaos persisted. Unable to conduct routine proceedings like Question Hour and Zero Hour, both Houses were ultimately adjourned until 11:00 AM tomorrow.

**SANJIO::LAXMI EPP 21.07.2026**

**CHIRAG PARLIAMENT REAX**

Union Food Processing Industries Minister Chirag Paswan today said that the government is committed to carrying out reforms in the education sector. Talking to the media in the Parliament House premises, Shri Paswan said Prime Minister Narendra Modi has consistently emphasised the need for reforms across all sectors, including Education. The Minister said reforms are being undertaken across all ministries. Mr Paswan also urged the Opposition to offer constructive suggestions and participate in meaningful dialogue.

**(S/B)**

Meanwhile, he also criticised the Opposition over repeated disruptions in Parliament, saying debates should be based on facts and held inside the House rather than through protests. Mr Paswan alleged that instead of participating in constructive debate, the Opposition was creating disruptions in the House and misled the public outside Parliament.

**(S/B)**

**<><>ANKIT/AKSHIT/1538**

**GAURAV EP-I 21.07.2026**

**NADDA- RML VISIT**

Union Health Minister Jagat Prakash Nadda today visited Dr Ram Manohar Lohia (RML) Hospital in New Delhi, and held a meeting with the doctors at the hospital. He also reviewed the condition of those injured

during yesterday's protest in the National Capital over the alleged exam paper leak of NEET-UG 2026. Mr. Nadda also visited Lady Hardinge Medical College and Hospital, and met the injured protesters who are admitted there.

**<><><> VISHNU/ARZOO/1425 HRS**

**SANJIO::LAXMI EPP 21.07.2026**

**LS - DRUG CONTROL**

Narcotics Control Bureau (NCB) has strengthened international cooperation in drug control through bilateral agreements with 27 countries and Memorandum of Understanding with 19 countries. In a written reply to a Question in Lok Sabha, Minister of State for Home Nityanand Rai said that the government has taken various steps to check and prevent the illicit trafficking of narcotics. He said, the Vision Document on Narcotics Control (2026-2029) was released last month to address the challenge of illicit drug trafficking and abuse of drugs. Mr Rai said, India holds regular Director General and Bilateral talks on drug-related matters with countries such as Myanmar, Nepal, Thailand, Sri Lanka, Indonesia, Singapore and the United States of America. The Minister said, zonal offices have been increased from 13 to 30, across the country to strengthen NCB.

**<><>DIPENDRA/1601**

**SANJIO EP-I**

**21.07.2026**

**JITENDRA- IIPA AND ICAI MOU**

Minister of State for Personnel, Public Grievances, Pensions, Dr Jitendra Singh today said that India's next generation governance reforms must be driven by evidence-based decision making, professional capacity building and robust financial management at the grassroots. He made these remarks while addressing the Memorandum of Understanding signing ceremony between the Centre for Urban Studies (CUS), Indian Institute of Public Administration (IIPA), and the Institute of Chartered Accountants of India (ICAI) for Capacity Building of Municipalities and Strengthening Municipal Accounting and Financial Management Practices.

Dr Singh said strong institutions, backed by research and professional expertise, are essential for creating efficient Urban Local Bodies capable of meeting the aspirations of a rapidly urbanising nation. He said that governance today is increasingly shaped by technology, reliable data and

professional systems, making municipal accounting reforms more relevant than ever before. Talking about the institutions, the Minister said while IIPA has expanded far beyond its traditional role of training civil servants to serve elected representatives, judicial officers, defence personnel, the private sector and other stakeholders, ICAI has emerged as one of the world's largest professional accounting bodies with unmatched expertise in financial management. Dr Singh noted that bringing these complementary strengths together would create a strong institutional platform for improving governance at the municipal level. He also expressed confidence that the partnership would open a new chapter in institutional collaboration for municipal governance and public financial management.

The collaboration seeks to combine IIPA's expertise in governance, research and public administration with ICAI's professional strengths in accounting, auditing and public financial management to support institutional reforms across municipalities. The agreement will remain in force for an initial period of three years.

**<><>ARZOO/ANUPAM/1754**

**SANJIO EP I 21.7.26**

**VP TAMIL NADU**

Vice-President CP Radhakrishnan will visit Coimbatore and Tiruppur in Tamil Nadu tomorrow. The Vice President's Secretariat informed that during the visit, Mr Radhakrishnan will grace the inauguration of the GKNM College of Nursing in Coimbatore as the Chief Guest. The Vice President will also visit the Avinashi Lingeshwarar Shiva Temple in Avinashi, Tiruppur.

<><>Rohan/1637 hrs

**SANJIO EP-I 21.07.26**

**MINORITIES COMMISSION-CHAIRMAN**

Harjit Singh Grewal today assumed the charge as the Chairman of the National Commission for Minorities in New Delhi. His appointment was notified by the Ministry of Minority Affairs on 16th of this month.

Talking to the media after taking charge, Mr. Grewal said that the Commission will work for the welfare of all minority communities and

discharge its responsibilities independently. He said the Commission remains committed to addressing genuine grievances and ensuring that issues concerning minorities receive due attention. Mr. Grewal also dismissed the misconceptions which are being spread regarding the condition of minorities in the country. He asserted that the Commission would rely on facts and data while dealing with such concerns and would present verified information to the public. He added that the Commission would examine every matter objectively and take appropriate action wherever required. Mr Grewal said that the commission is poised to further strengthen its efforts towards ensuring justice, equality, empowerment and inclusive development.

**BYTE- HARJIT SINGH GREWAL ( IN GNR MAIL)**

**SHIVANG/AMAN/1645 HRS**

**SANJIO::LAXMI EPP 21.07.2026**

**LS-GIRIRAJ-TEXTILE EXPORTS**

Despite global headwinds and geopolitical disruptions, India's exports of textiles and apparel, including handicrafts, stood at over three lakh 25 thousand crore rupees in 2025-26, registering a growth of 1.8 per cent. The export was over three lakh 19 thousand crore rupees in 2024-25. In a written reply to a Question in Lok Sabha, Union Textiles Minister Giriraj Singh said that the Government has implemented several schemes and undertaken various initiatives to strengthen the global competitiveness and export preparedness of the Textile and Apparel sector.

He said, the initiatives include the PM Mega Integrated Textile Regions and Apparel (PM MITRA) Parks Scheme, the Production Linked Incentive (PLI) Scheme for Textiles, the National Technical Textiles Mission (NTTM), SAMARTH-Scheme for Capacity Building in the Textile Sector, and the launch of various components including Market Access Support and interest subvention under the Export Promotion Mission etc. The Minister said, several measures have recently been undertaken by the Ministry to support the Textile and Apparel exports and address emerging global challenges.

**<>BISHAL/MAIL/1634**

**GAURAV DP-I 21.07.2026**

**IMD-WEATHER DAY**

India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh and Muzaffarabad for today. IMD has also issued orange color warning for heavy to very heavy rainfall over Delhi, Haryana, Chandigarh, Punjab, Uttar Pradesh, Uttarakhand, Bihar, East Madhya Pradesh, Goa, Madhya Maharashtra, and parts of North East India for the day. Meanwhile, Andhra Pradesh, Jammu and Kashmir, Ladakh, Tamil Nadu, Puducherry and Karaikal are expected to experience thunderstorms accompanied by lightning and gusty winds during the next three days. According to IMD, similar conditions are also likely to prevail over Andaman and Nicobar Islands, Bihar, Interior Karnataka, Jharkhand, Madhya Pradesh, Odisha, Rajasthan and Telangana till the 24th of this month.

**<><>PRIYA/SAUMYA/1303 HRS**